## ఇళ్ల మంజూరులో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## ఆప్యాయతకు చిరునామా తోట సంజీవరెడ్డి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 227 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 12 ఆగస్టు 2026

### సగర్వంగా హర్ ఘర్
# తిరంగా

- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్




## పాతబస్తీ మెట్రో పనుల్లో
# వేగం పెంచాలి

● పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి ● మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు ● అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో మిగతా2లో...




## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

- 132కు చేరిన మృతుల సంఖ్య
- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం




## జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి చర్చలు లేకుండానే పలు బిల్లులపై మోడీ ప్రభుత్వం ఆమోద ముద్ర వేయించుకుంటుంది. సోమవారం లోక్ సభలో విదేశీ విరాళాల మిగతా2లో...



## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

- సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు: కెటిఆర్




**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానులవుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని

మిగతా2లో...



## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ

**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి

మిగతా2లో...

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

- కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని,నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి,పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని మిగతా2లో...

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత



- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంద్రాగస్టు రోజు సంగారెడ్డి పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనసమీకరణ, భద్రత, వేదిక తదితరాంశాలపై ఫోకస్ పెట్టింది. ఇదే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు మిగతా2లో...

## ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

● యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం ● ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా

మిగతా2లో...




## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

● చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం ● యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి ● నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి ● ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు ● సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్ ● ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

**న్యూఢిల్లీ, 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది.

# నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷-రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు.

ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నుల్లో మరింత వేగం పెంచాలని,మ్యాన్ పవర్ పెంచి మూడు షిఫ్టుల్లో పనిచేయాలని తెగేసి చెప్పారు. నెలకు ఆరు స్లాబుల చొప్పున పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ మంత్రికి తెలిపింది. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 2026 సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని ఆర్ అండ్ బి అధికారులు,వర్క్ ఏజెన్సీ ఆ దిశగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో 22ఏ అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మలాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిషేధిత ఆస్తుల(22ఏ) జాబితాకు సంబంధించి అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఇందులో పొందుపరచాలని ఆదేశించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**సంగారెడ్డి,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

(మొదటి పేజీ తరువాయి)

రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌరవమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్ పాల్గొన్నారు.

# జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026పై విపక్షాలు పలు సందేహాలు లెవనెత్తిన పట్టించుకోకుండా హడవిడిగా ఆమోదించారు. దీంతో సదురు బిల్లుపై పలు రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఎఫ్‌సీఆర్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని తమిళనాడు శాసనసభ మంగళవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. రాష్ట్రాలు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని సూచించింది. మిజోరంలో వివిధ క్రైస్తవ మత విభాగాలకు చెందిన వేలాది మంది ఐజ్వాల్‌లో ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మిజోరం కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ విమర్శల నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై మోడీ సర్కార్ వెనక్కి తగ్గింది.విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపనున్నట్లు సమాచారం. కాగా, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును 2026 మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎఫ్‌సీఆర్ఏ నమోదు రద్దైన, స్వచ్ఛందంగా వదులుకున్న లేదా పునరుద్ధరణ పొందని సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల పర్యవేక్షణ, నిర్వహణ, వాటి భవిష్యత్ వినియోగానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. చట్టంలోని జరిమానా విధానంలో మార్పులు కూడా ఇందులో ప్రతిపాదించారు. ఎఫ్ఫ్‌సీఆర్ఏ నమోదు రద్దు అయినప్పుడు లేదా పునరుద్ధరణ జరగనప్పుడు చర్చిలు, స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం లేదా విక్రయించే పరిస్థితులు ఏర్పడతాయని నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌధాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతోనూ మంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంగారెడ్డి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు.అదే రోజు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని తెలిపారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రాష్ట్రంలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్దిదారులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెలా ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఇందుకోసం సరఫరా చేస్తోందని చెప్పారు. స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆప్యాయతకు చిరునామా తోట సంజీవరెడ్డి

**- ఆయన మరణం**

**తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది**

**- రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ**






**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం నివాసి, స్వయంభు కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తోట సంజీవరెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ అన్నారు. మంగళవారం సత్యనారాయణపురంలోని తోట సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సాదిక్ అలీ మాట్లాడుతూ.. తోట సంజీవరెడ్డి అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆత్మీయత, మానవత్వం, సేవాభావాన్ని తన జీవితంలో భాగంగా చేసుకున్న సంజీవరెడ్డి అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తి అని గుర్తుచేశారు. సత్యనారాయణపురంతో పాటు చుట్టుప్రక్కల పరిసర గ్రామాల్లోని ప్రతి ఒక్కరినీ బాబాయ్, పిన్ని, అన్నా అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ అనుబంధాలను పెంచుకున్నారని తెలిపారు. ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ, అవసరమైన సందర్భాల్లో తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందిన సంజీవరెడ్డి ఇక లేరన్న విషయం జీర్ణించుకోవడం కష్టంగా ఉందన్నారు. ఆయన అందించిన సేవలు, చూపిన ఆప్యాయత, పలికిన ఆత్మీయ పలుకులు కుటుంబ సభ్యులకే కాకుండా పలు గ్రామాల్లోని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని సాదిక్ అలీ పేర్కొన్నారు. స్వయంభు కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. పదవిని ఒక బాధ్యతగా భావించి దేవస్థాన సేవలో నిబద్ధతతో పనిచేశారని అన్నారు. ఆయన సేవా స్ఫూర్తి, సౌమ్య స్వభావం, ఆప్యాయతలను కొనియాడారు. మనుషుల మనసులను సంపాదించుకున్న మనసున్న మనిషిగా తోట సంజీవరెడ్డి జ్ఞాపకాలు మిగిలిపోయాయని, ఆయన లేని లోటు కుటుంబానికే కాదు.. ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ తీరని లోటేనని సాదిక్ అలీ అన్నారు. ఈ సందర్భంగా తోట సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు ఊరడి జనార్దన్ రెడ్డి, తోట చిన్న వెంకటరెడ్డి, తోట పెద్ద వెంకటరెడ్డి, కుమారుడు తోట రాజిరెడ్డి, మామిళ్ల యాకారెడ్డి, తోట ఉమాకర్ రెడ్డి, తోట జనార్దన్ రెడ్డి, మామిళ్ల రవీందర్ రెడ్డి, సోదరి మామిళ్ల రమాదేవి తదితరులను సాదిక్ అలీ పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఆనాడు బీఆర్ఎస్ కబ్జాలు.. ఈనాడు బీజేపీ దాడులు

**● ప్రశాంత కరీంనగర్ ప్రజలను పరేషాన్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం: సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్ టౌన్ ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా కబ్జాలు, దాడులకు పాల్పడే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ హయాంలో కబ్జాలు జరిగాయని, ప్రస్తుతం బీజేపీ నేతల ఆధ్వర్యంలో దాడుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ప్రజలను రాజకీయ కక్షలతో పరేషాన్ చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. కబ్జాలు, దాడులు చేసే వారెవరైనా చట్టం ముందు సమానమేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ కుమార్, కరీంనగర్‌లో జరుగుతున్న దాడులపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దాడులను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాజకీయాలను పక్కనపెట్టి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. కరీంనగర్‌లో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ.20 వేల తక్షణ సాయం అందించిన ఎన్ఆర్ఐ తోట సత్యం**



**రామడుగు, ఆగస్టు 11 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** రామడుగు గ్రామానికి చెందిన జిట్టవేణి భూలక్ష్మి, మమత కుటుంబాలు అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్‌లు ఎన్ఆర్ఐ తోట సత్యం దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన తోట సత్యం కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. “నేను ఉన్నాను.. ధైర్యంగా ఉండండి” అంటూ వారికి ధైర్యం చెప్పి, తక్షణ ఆర్థిక సహాయంగా రూ.20,000 అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తోట సత్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమని ముదిరాజ్ కుల పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు రాగం లచ్చయ్య, జిట్టవేణి అంజిబాబు, ఉత్తమ్ కనకయ్య, జిట్టవేణి రమేష్, మామిడి రాజ్‌కుమార్, మామిడి శ్రావణ్, కారుపాకుల నరేష్, రాగం రవి, మామిడి తిరుపతి, మధు, కీర్తి కుమార్, జిట్టవేణి అంజి, పాక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీటికి భరోసా.. సీడీఏ సేవలు అభినందనీయం

**ప్రజల దాహార్తికి సీడీఏ చేయూత**

**రూ.80 వేలతో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు**

**తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించిన సీడీఏ.. కృతజ్ఞతలు తెలిపిన లంకాసాగర్ గ్రామస్తులు**

**గ్రామ సర్పంచ్ మందడపు లీలావతి**

**సిడిఏ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్**





**పెనుబల్లి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం అందించడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ (సీడీఏ) సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ రూ.80 వేల వ్యయంతో ఉచిత మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేసింది. సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గ్రామ సర్పంచ్ మందడపు లీలావతి, రెవ. ఎనోష్ కుమార్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దీంతో చేతిపంపు గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ మందడపు లీలావతి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం సీడీఏ సంస్థ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రెవ. ఎనోష్ కుమార్ స్పందించి మానవతా దృక్పథంతో ఉచితంగా మంచినీటి చేతిపంపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సీడీఏ సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్‌కు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రెవ. ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమన్నారు. సమాజ సేవను ప్రధాన లక్ష్యంగా సీడీఏ సంస్థ పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంస్థ ముందుకు సాగుతోందన్నారు. గ్రామంలో ఉచిత మంచినీటి చేతిపంపు ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ తాగునీటి సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి పరిష్కారం చూపిన సీడీఏ సంస్థకు, రెవ. ఎనోష్ కుమార్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సీడీఏ సంస్థను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తేళ్ల ఆనందరావు, వార్డు సభ్యులు ధర్మసోత్ రాంబాబు, జొన్నలగడ్డ బేబీ, కండె కాంతారావు, అజ్మీర శ్రీనివాసరావు, మాలావత్ ప్రేమ్ కుమార్, మూడు గోపి, పులపాక రవి, శనగోని సోమమ్మ, మూడు రమేష్, జొన్నలగడ్డ సునీత, మూడు రాణి, బాదావత్ నాగేశ్వరరావు, మూడు నరసింహా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌కు ఘన సన్మానం

**- గోపాల్‌రావుపేట్‌లో పబ్బతి మల్లారెడ్డిని సన్మానించిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి**



**రామడుగు, ఆగస్టు 11 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్‌రావుపేట్ గ్రామానికి చెందిన పబ్బతి మల్లారెడ్డి రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి పబ్బతి మల్లారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని పబ్బతి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇళ్ల మంజూరులో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం

**గుర్తింపు ప్రక్రియ వెంటనే చేపట్టాలి**

**అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం కల్పించేందుకు గుడిసెవాసుల గుర్తింపు ప్రక్రియను వెంటనే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, గృహనిర్మాణ సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరు, ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో గుడిసెల్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించి, వారి పూర్తి వివరాలతో కూడిన జాబితాను వెంటనే సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలను కూడా సేకరించి వెంటనే అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రగతిలో ఉన్న ఇళ్ల పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ శ్రావణ మాసంలో మంజూరు పత్రాలు అందించేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఎన్.ఆర్ మల్హోత్రా(తిమ్మాపూర్), వీ.వీ వరలక్ష్మి (మానకొండూర్),పి.అనిత(శంకరపట్నం),వి.సురేందర్ (గన్నేరువరం),కె.ప్రవీణ్ (బెజ్జంకి), వై.శశికళ (ఇల్లంతకుంట),హౌసింగ్ డీఈఈ ఎస్.వెంకటరమణ,ఏఈలు జి.రఘ్వీ, రంగు అజయ్ కుమార్, ఏ.కృష్ణ ప్రసాద్, దుర్గం మహేశ్, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం

**- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి దేశభక్తి స్ఫూర్తిని చాటాలి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా**



**ఉప్పల్ ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** చెంగిచెర్ల లో దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంగిచెర్ల విభాగం బిజెపి అధ్యక్షులు ఎరుపుల మహేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెంగిచెర్ల విభాగం కార్యదర్శి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భాగంగా జెండా పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి, స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతా భావాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయండి

**● బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్ కుమార్ పిలుపు**




**కరీంనగర్ టౌన్ ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగస్టు 17న భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్.) చేపడుతున్న 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని బి.ఎం.ఎస్. కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ... జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జూలై 26, 27, 28 తేదీలలో జరిగిన బి.ఎం.ఎస్. కేంద్ర కార్యకారిణి సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై విస్తృతంగా చర్చించారని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కార్మిక వర్గ న్యాయమైన డిమాండ్ల సాధనకై 2026 ఆగస్టు 17న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ పోరాటం కేవలం ఏ ఒక్క రంగానికో పరిమితం కాదని, అసంఘటిత రంగ కార్మికులు, బీడీ కార్మికులు, బ్యాంకులు, ఎల్.ఐ.సి., ఇ.పి.ఎస్.–95 పింఛనుదారులు, పథక కార్మికులు (అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశా సిబ్బంది), భవన నిర్మాణ కార్మికులు, ప్లాట్‌ఫార్మ్ కార్మికులు, రవాణా కార్మికుల హక్కుల సాధన కోసం జరుగుతున్న చారిత్రాత్మక పోరాటమని మోత్కూరి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. ఇ.యస్.ఐ.సి. అర్హత వేతన పరిమితిని రూ. 21,000 నుండి రూ. 42,000 కు పెంచి కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఇ.పి.ఎఫ్. కనీస పెన్షన్‌ను రూ. 1,000 నుండి రూ. 7,500 కు పెంచి దానికి కరువు భత్యం (డి.ఎ.) అనుసంధానించాలని, ఉచిత ఇ.యస్.ఐ. / ఆయుష్మాన్ భారత్ వైద్య సౌకర్యం కల్పించాలని, ఇ.పి.ఎఫ్. వేతన పరిమితిని రూ. 15,000 నుండి రూ. 30,000 కు పెంచాలని, కనీస వేతనం రూ. 30,000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒప్పంద, బాహ్య నిర్వహణ ఉద్యోగులకు సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) తీర్పు ప్రకారం సమాన వేతనం వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పపుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, గోంటి సురేందర్, రేణిగుంట శంకర్, ఆవదుర్తి రవి, ప్రసాద్ మధుకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 2026 డిజిటైజేషన్ 100 శాతం పూర్తి

**● 1,200కు పైగా ఓటర్లున్న రెండు పోలింగ్ కేంద్రాలకు అదనంగా రెండు పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలు ● రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వెల్లడించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**కల్లూరు, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారమ్‌ల డిజిటైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసినట్లు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో డేటా ఖచ్చితత్వం, పారదర్శకతకు డిజిటైజేషన్ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా 116 సత్తుపల్లి (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 61, 64లో ఓటర్ల సంఖ్య 1,200కు మించడంతో ఆయా పోలింగ్ ప్రాంతాల్లో అదనంగా రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు సమావేశంలో వెల్లడించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎన్నికల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం, సహకారం ఎంతో ముఖ్యమని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. ఓటర్లకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చే సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు. సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆవులను వదిలితే చర్యలు తప్పవు

**- పశువుల యజమానులనుకు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక**




**కల్లూరు, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో ఆవులను వదిలి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని మున్సిపల్ కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి సంబంధిత పశువుల యజమానులను హెచ్చరించారు. రోడ్లపై పశువులు సంచరించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో రోడ్లపై ఆవులను వదులుతున్న కుటుంబాలను నేరుగా కలిసి, తమ ఆవులను వెంటనే ఇళ్ల వద్ద కట్టివేసుకోవాలని సూచించారు. ఇకపై రోడ్లపై పశువులను వదిలితే మున్సిపల్ నిబంధనల ప్రకారం జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పశువుల యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని, పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్‌లో ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్ భవనం కూల్చివేతపై తీవ్ర ఆందోళన

**బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్**





**కరీంనగర్ ఆగస్టు 11(పిసి డబ్ల్యూ న్యూస్):** ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్ కూల్చివేత భవనం ముందు ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో ధర్నా చేసిన బాధితులను పారమర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్‌లో మున్సిపల్ అధికారులు, భవన యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి 3 అంతస్తుల 'ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్' భవనాన్ని కూల్చివేసే క్రమంలో పక్కనే ఉన్న నివాస గృహాలకు భద్రత కల్పించడంలో సంబంధిత యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. భవనం కూల్చివేత పనులు ప్రారంభమైన సమయంలోనే పక్కనున్న ఇళ్లపై ఇటుకలు, కాంక్రీట్ ముక్కలు పడుతున్న విషయాన్ని సంబంధిత వారికి తెలియజేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా పనులు కొనసాగించారు. ఈ రోజు కూల్చివేత సమయంలో పెద్ద ఎత్తున ఇటుకలు, కాంక్రీట్ గోడ భాగాలు పక్కనే ఉన్న ఇంటిపై పడటంతో రేకులు తీవ్రంగా దెబ్బతిని, ఇంట్లోకి శిథిలాలు పడిపోయాయి. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న ఒక మహిళకు ఇటుకలు తగిలి గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పినప్పటికీ, ఆ కుటుంబానికి భారీగా ఆస్తి నష్టం జరిగింది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత కంటే ఏ నిర్మాణ పనులూ ముఖ్యమైనవి కావు. పలుకుబడి లేదా అధికార పరిచయాలు ఉన్నాయనే భావనతో ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదు. **చట్టాలు ఉల్లంఘనలు:** నేషనల్ బిల్డింగ్ కోడ్ & టౌన్ ప్లానింగ్ నిబంధనలు: బహుళ అంతస్తుల భవనాలను కూల్చివేసేటప్పుడు చుట్టుపక్కల ప్రజల రక్షణ కోసం ప్రామాణిక భద్రతా వలయాలు, బారికేడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. భారతీయ న్యాయిక సంహిత – సెక్షన్ 125 & 324: నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇతరుల ప్రాణాలకు ముప్పు తలపెట్టడం, ఇతరుల ఆస్తికి తీవ్ర నష్టం కలిగించడం చట్టరీత్యా క్రిమినల్ నేరం. మున్సిపల్ యాక్ట్ 2019: ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది. **అధికారుల బాధ్యతారాహిత్యం:** ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని గత నెల 27నే మున్సిపల్ కమిషనర్‌కు పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం శోచనీయం. స్థానిక కార్పొరేటర్ స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అశ్విని, శ్రీధర్‌లకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించినా స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. సదరు అధికారులు లంచాల మత్తులో తూగుతూ ప్రజాసమస్యలను గాలికొదిలేశారని ఆరోపించారు. **AIFB ప్రధాన డిమాండ్లు:** 1. అధికారులు వెంటనే ఘటనాస్థలిని పరిశీలించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తక్షణ న్యాయం చేయాలి. 2. భద్రతా నిబంధనలు పాటించకుండా కూల్చివేతలు చేపట్టి, మహిళ గాయపడటానికి కారణమైన ఓల్గా చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యంపై చట్టపరమైన, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 3. దెబ్బతిన్న బాధిత కుటుంబ ఇంటిని తక్షణమే హాస్పిటల్ యాజమాన్యంతో ఉచితంగా పునర్నిర్మించి ఇవ్వాలి. 4. ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అశ్విని, శ్రీధర్‌లపై చట్టపరమైన, శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ప్రజల భద్రత విషయంలో రాజీపడేది లేదు. 27వ డివిజన్ ప్రజలకు న్యాయం జరిగే వరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో బాధ్యతాయుతంగా మా పోరాటం కొనసాగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పథకాల అమలులో మానవీయ కోణం

**సొంతింటి కల సాకారం సర్కార్ లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వెనుక మానవీయ కోణం దాగి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. **నిరుపేదల ఇళ్లకు అడ్డంకులు సరికాదు** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గిట్టక కొందరు బీఆర్ఎస్ నాయకులు కోర్టులను ఆశ్రయించి లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అల్గునూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల విషయంలోనూ అక్కడి బీఆర్ఎస్ నాయకుడు కోర్టును ఆశ్రయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. నిరుపేదలు ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలనే ఆలోచనను అడ్డుకోవడం అత్యంత అమానుషమని అన్నారు. **గత పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలి** గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతమందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేశారో బీఆర్ఎస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని కవ్వంపల్లి సూచించారు. కనీసం కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని గత ప్రభుత్వం.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలు చేపడుతుంటే విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. అసత్య ప్రచారాలు చేయడం, ఇతరులపై బురదజల్లడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, గ్రామాల్లో ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయవద్దని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. **గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి** రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గృహప్రవేశాలు జరుపుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్ మాట్లాడుతూ అల్గునూరుకు తొలి దశలో 94 ఇళ్లు మంజూరు చేయగా, రెండో దశలో 17 గృహాలు మంజూరు చేశామన్నారు. మూడో దశకు సంబంధించి కసరత్తు కూడా చేపట్టామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పోరండ్ల, నుస్తులాపూర్ ప్యాక్స్ అధ్యక్షులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కంది అశోక్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, తమ్మనవేణి రమేశ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, బండపెల్లి లక్ష్మణ్, పెరుక రవీందర్, మార్క నర్సయ్య,తుర్తి అరవింద్, పెంట వినోద్ కుమార్, వై.తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

**● మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి ● సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు ● పెంజర్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు**



**షాద్ నగర్, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు, సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, బోనాల కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సర్పంచ్ జగన్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు కుమ్మరి రమేష్, నందిగామ సుధాకర్, గ్రామ కమిటీ నాయకులు దేశాల రమేష్, దేశాల జైపాల్, గోవర్ధన్, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేతో భూమికి డిజిటల్ మ్యాప్‌తో భూధార్ కార్డులు: జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్





**రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు**

**రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత**

**సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో**

**తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సత్తుపల్లి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సూమరు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు. గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కుదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# గురుకులంలో ఎలుకల బెడద.. ఆరుగురు విద్యార్థినులకు కాటు

**అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకులంలో ఘటన.. ఆస్పత్రికి తరలింపు**

**విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.. తల్లిదండ్రుల విజ్ఞప్తి**









**పెనుబల్లి, ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్) :**పెనుబల్లి మండలం అడవిమల్లెలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహంలో ఎలుకల బెడదతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో ఆరుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన గురుకుల సిబ్బంది విద్యార్థినులను లంకాసాగర్ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్స అందించినట్లు తెలిసింది.ఎలుకల సంచారంతో విద్యార్థినులు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. అయితే విద్యార్థినులు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకుంటే సమస్యను నియంత్రించవచ్చని అధికారులు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. హాస్టల్ పరిసరాల్లో పారిశుద్ధ్య లోపాలు, ఆహార పదార్థాల నిల్వ, చెత్త నిర్వహణ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఘటనపై సమగ్రంగా పరిశీలించి ఎలుకల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు హాస్టల్‌లో శానిటేషన్, ఫుడ్ స్టోరేజ్, పడకగదుల పరిశుభ్రతను తనిఖీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత శాఖల అధికారులు తక్షణమే గురుకులాన్ని తనిఖీ చేసి, అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బిజెపి జిల్లా రథసారధి సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్..







**హుస్నాబాద్ ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంను మంగళవారం రోజునా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఆర్ఎస్ఎ స్ స్వయం సేవక్, విశ్వహిందూ పరిషత్ , కరీంనగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా , పార్టీకి అంకితభావంతో సేవలందించి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా న్యాయవాది సాయిని మల్లేశం నియమితులు కావడం సంతోషకరంగా ఉందని , వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు. బిజెపి జిల్లా రథసారధి సాయిని మల్లేశం ఇన్స్పిరేషన్ నాయకుడని బిజెపి హుస్నాబాద్ నేత పొన్నం శ్రీనివాస్ కొనియాడారు. బిజెపి నాయకులు పొన్నం శ్రీనివాస్ మంగళవారం రోజున జిల్లా రథసారథి సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు.కరీంనగర్ జిల్లా బీజేపీకి కొత్త దిశ , కొత్త నాయకత్వం సాయిని మల్లేశం ఆధ్వర్యంలో దక్కడం హర్షనీయమని , సాయిని మల్లేశం నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ,పనిచేసే ప్రతి సామాన్య కార్యకర్తకు సాయిని మల్లేశం ఇన్స్పిరేషన్ నాయకుడు అని పొన్నం శ్రీనివాస్ అన్నారు.

# విద్యార్థుల చిరునవ్వే లక్ష్యం.. సేవలో సంతృప్తి..!

**● ఎమ్మెల్యే రాగమయి జన్మదినం సందర్భంగా ప్రీ-ప్రైమరీ చిన్నారులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు పంపిణీ ● విద్యార్థుల కోసం కుర్చీలు అందజేసిన కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ● చిన్నారుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తున్న సేవాభావం**







**కల్లూరు, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ప్రజా సేవ అంటే కేవలం రాజకీయ కార్యక్రమాలకు పరిమితం కాకుండా సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలవడమే నిజమైన సేవకు నిదర్శనమని కల్లూరు మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు చాటి చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను కూడా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించడం అభినందనీయమన్నారు. చిన్న వయసులోనే పిల్లలకు పాఠశాల వాతావరణం, విద్యపై ఆసక్తి పెంపొందించేలా ప్రీ-ప్రైమరీ విద్య ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించడం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా గొప్ప అడుగు అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినం సందర్భంగా చిన్నారులతో కొంత సమయం గడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు కౌన్సిలర్ రాంబాబు. ఎమ్మెల్యే కోరిక మేరకు చిన్నారులకు ఉపయోగపడే వస్తువులను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు నిజమైన సంతృప్తినిస్తుందని చెప్పారు.ప్రజా ప్రతినిధులు తమ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నారుల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు ముందుకు రావడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చన్నారు.విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు అందించడంతో పాటు కుర్చీలు సమకూర్చిన కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు సేవా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ప్రజా జీవితంలో ఉన్నవారు పదవులను కేవలం బాధ్యతగా కాకుండా సేవకు అవకాశంగా భావిస్తే మరెంతో మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు. ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులకు 250 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**● మధ్యాహ్న భోజన పథకానికి సేవాభావంతో సహకారం**



**కల్లూరు, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్)** :తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు సహకారంతో, పసుమర్తి సతీష్ అందించిన ఆర్థిక సహాయంతో కళాశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అవసరమైన 250 స్టీల్ ప్లేట్లు, గ్లాసులను కళాశాలలో పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ సామగ్రిని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరింతగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి, 15వ వార్డు కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, మున్సిపల్ కౌన్సిలర్లు భూక్య రాంబాయి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, పసుమర్తి రాంబాబు, దోసపాటి శ్రీనివాసరావు, ఆళ్లకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, అనుమోలు శ్రీనివాసరావు, సంతాన వేణుగోపాలస్వామి చైర్మన్ దారా రంగ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్, అధ్యాపకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు


# ఖర్ఖానా గడ్డ-2 అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సేవా కార్యక్రమం...



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం కార్ఖానా గడ్డ -2 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం రోజున శ్రీ కృష్ణ చైతన్య అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు పద్మిని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ స్కూల్ పిల్లలకు కాపీలు, పలకలు, బలపాలు, ఆట వస్తువులు మరియు బిస్కట్ ప్యాకెట్లు డొనేట్ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి, అంగన్వాడీ టీచర్ . కే వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్ పి. రమ, ఆసరా వర్కర్, ఆర్ పి మూర్తి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉమారాణి మాట్లాడుతూ శ్రీ కృష్ణ చైతన్య అమ్మ ఫౌండేషన్ పద్మిని ఆధ్వర్యంలో పద్మిని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా మరిన్ని చేయాలని ఆకాంక్షించి , ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి


- మీ అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చి ఆర్టీసీ డిపో అభివృద్ధికి పాల్పడండి



**తొరూరు ప్రతినిధి, ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కోరారు. 12వ తేదీ బుధవారం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053 డిపో మేనేజర్ తోరూర్ డిపో.

# కరీంనగర్‌లో 13న తాగునీటి సరఫరాకు అంతరాయం

**- పంప్‌హౌస్‌లలో మరమ్మతులు.. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ సూచన**



నగర పాలక సంస్థ, కరీంనగర్

తేది: 11.08.2026

-: పత్రిక ప్రకటన :-


ఇందు మూలముగా కరీంనగర్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నగరంలోని ఫిల్టర్ బెడ్ నందు 150 HP మరియు 350 HP పంప్ హౌస్ నందు మరమతులు జరుగుచునవి. కావున తేదీ: 13.08.2026 అనగా గురువారం రోజున లో లెవెల్ నీటి సరఫరాకు అంతరాయము కలుగుతుంది. కావున అట్టి ప్రాంతములో గల ప్రజలు త్రాగు నీరును పొదుపుగా వాడుకోగలరని మనవి.


ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
నగర పాలక సంస్థ, కరీంనగర్

**కరీంనగర్, ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని ఫిల్టర్ బెడ్ వద్ద 150 హెచ్‌పీ, 350 హెచ్‌పీ పంప్‌హౌస్‌లలో మరమ్మతు పనులు జరుగుతున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 13, గురువారం రోజున నగరంలోని లో లెవెల్ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంబంధిత ప్రాంతాల ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకుని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.

# వీధిలైట్లు లేక చీకట్లో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి

**రాత్రివేళ పేషెంట్లు, బంధువులకు తీవ్ర ఇబ్బందులు పాములు, తేళ్ల భయం**







**ఏటూరునాగారం,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రివేళ కనీస వసతులు లేక పేషెంట్లు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో సరైన వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో మొత్తం చీకటిమయంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పేషెంట్లు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాలన్నా, మందులు తీసుకోవాలన్నా, టాయిలెట్‌కు వెళ్లాలన్నా చీకట్లోనే వెళ్లాల్సి వస్తోందని పలువురు చెబుతున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పొదలు, చీకటి ఉండటంతో పాములు, తేళ్లు వంటి విషపూరిత జీవులు సంచరించే ప్రమాదం ఉందని పేషెంట్ల బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **ఆసుపత్రి గదుల్లోనూ వెలుతురు అంతంతమాత్రమే** బయట పరిస్థితి ఇలా ఉంటే, పేషెంట్లు చికిత్స పొందుతున్న కొన్ని గదుల్లో కూడా సరైన లైటింగ్ సౌకర్యం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో పేషెంట్లను పరిశీలించడానికి, మందులు ఇవ్వడానికి సిబ్బందికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి పేద, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. ఇలాంటి ఆసుపత్రిలో కనీసం విద్యుత్ వెలుతురు, వీధిలైట్లు, పరిసరాల శుభ్రత వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. **అధికారులు వెంటనే స్పందించాలి** రాత్రివేళ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు, గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లల తల్లిదండ్రులు చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విషపూరిత పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని పేర్కొంటున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, పేషెంట్ల గదుల్లో అవసరమైన లైటింగ్‌ను మెరుగుపరచాలని, పరిసరాల్లోని పొదలను తొలగించి శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ప్రజలు వైద్యాధికారులు, సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు. ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నప్పటికీ, ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేకపోతే పేషెంట్లకు ఇబ్బందులు తప్పవని, ఇకనైనా అధికారులు సమస్యను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ములుగు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ఏటూరునాగారం ప్రత్యేక రెవెన్యూ మండలంగా నమోదై ఉంది.

# చెరువులా తలపిస్తున్న ఆర్టీసీ బస్టాండ్.

**- బస్సులతో పాటు రెండు పడవలను తిప్పండి అంటున్న ప్రయాణికులు ?.**

**- పై అధికారుల పట్టింపు కరువు.**

**- బస్టాండ్‌లో మా బాధలను ఎవరు చూస్తారు ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళా ప్రయాణికురాలు**







**తొరూరు ప్రతినిధి, ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** ముందు చూస్తే నుయ్యి, వెనుక చూస్తే గొయ్యి లా తయారయింది అంటున్న ప్రయాణికులు. తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్. ఎప్పుడో ఒకటి రెండు వర్షాలకు బస్టాండ్ ఆవరణ మొత్తం నీరు నిలిచి చెరువుల తలపిస్తున్నదని ప్రయాణికులు బస్సు దిగే ప్రాంతంలో నీరు ఉండటం వలన దిగలేక అవస్థలు ఎదుర్కొన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఎంత మంచి బట్టలు వేసుకున్న ఈ బురదకి దుస్తులు అన్ని బురదమయం కావడం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి తిప్పలు తప్పడం లేదని అధికారులు బస్టాండ్ ఆవరణలో ఉన్న నీటిని దిగువ ప్రాంతానికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని కొందరు మహిళలు వారి మనసులోని బాధలను వెల్లడిస్తున్నారు. ఇతర డిపోల నుండి వచ్చే ఆర్టీసీ డ్రైవర్లు మాత్రం ఈ భారీ నీటిలో గుంతలు ఏర్పడి బస్సుల పట్టీలు విరిగిపోయే అవకాశాలు ఉన్నాయని అది కాకుండా ఎక్కడ గుంత ఉన్నదో తెలియక బస్సు కూడా పల్టీ అయ్యే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. ఆర్టీసీ బస్సులతోపాటు రెండు పడవలను ఏర్పాటు చేస్తే నీటిలో సరదాగా తిరిగి రావచ్చు అని ప్రయాణికులు ఎద్దేవా చేస్తున్నారు?. టి జి ఎస్ ఆర్ టి సి తొర్రూరు బస్టాండ్ లో నెలకొన్న వాతావరణం పై డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర్ స్వామి వివరణ కోరగా బస్టాండ్ లోని పరిస్థితి గతంలో నుండే ఉన్నదని నేను బదిలీపై వచ్చిన అనంతరం ఇప్పుడే చూస్తున్నానని పేర్కొన్నారు.

బస్టాండ్ పరిసర ప్రాంతాల పరిస్థితిని పూర్తిగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని త్వరలో నీటిని దిగువకు వదిలి ఆ ప్రాంతాన్ని మరమ్మత్తులు చేసే విధంగా పై అధికారులు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మరమ్మతులు చేసేందుకు గుత్తేదారులు ఎవరూ రాకపోవడంతో మరికొంత ఆలస్యం అయ్యే విధంగా ఉన్నదని ప్రయాణికులు మరి కొద్ది రోజులు ఓపిక పట్టాలని డి ఎం తెలిపారు.

# ఫీజుల వసూళ్లలో వేగం.. విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యం!

**- పరిమితికి మించి విద్యార్థులతో తిప్పుతున్న శ్రీ చైతన్య బస్సు సీజ్..**

**- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఆర్టీఓ హెచ్చరిక**

**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- యుఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు.. వారి భద్రత విషయంలో మాత్రం బాధ్యతను విస్మరిస్తే ఎలా? వేలాది రూపాయల బస్సు ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన యాజమాన్యాలు నిబంధనలను గాలికొదిలేస్తే.. ఆ నిర్లక్ష్యానికి మూల్యం ఎవరు చెల్లించాలి? విద్యార్థుల ప్రాణాలేనా? అనే ప్రశ్నలు ఖమ్మం నగరంలో తాజాగా చోటుచేసుకున్న ఘటనతో తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఖమ్మం నగరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థకు చెందిన బస్సులో పరిమితికి మించి భారీ సంఖ్యలో విద్యార్థులను తరలిస్తున్నారనే ఆరోపణలపై యుఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘం నాయకులు మంగళవారం బస్సును అడ్డుకుని నిరసన చేపట్టారు. ఒకే బస్సులో సుమారు 100 మందికి పైగా విద్యార్థులను తరలించడం వారి భద్రతను తీవ్ర ప్రమాదంలోకి నెట్టడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో బస్సు ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు, వారికి కనీస ప్రయాణ భద్రత కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. బస్సు సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను కిక్కిరిసి తరలించడం వల్ల చిన్నపాటి ప్రమాదం జరిగినా పెను విషాదంగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "విద్యార్థులు సంస్థలకు ఆదాయ వనరులు కాదు.. తల్లిదండ్రుల ఆశలు, కుటుంబాల భవిష్యత్తు. ఒక్కో విద్యార్థి ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరినప్పుడు సురక్షితంగా తిరిగి వస్తాడనే నమ్మకంతోనే తల్లిదండ్రులు పంపుతున్నారు. ఆ నమ్మకాన్ని వాణిజ్య ప్రయోజనాల కోసం వమ్ము చేయకూడదు" అని ఆయన అన్నారు. ఫీజుల వసూళ్లలో ఏమాత్రం వెనకడుగు వేయని కార్పొరేట్ విద్యాసంస్థలు, విద్యార్థుల రవాణా విషయంలో కూడా అదే స్థాయిలో బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించడం, ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించకపోవడం, భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. **నిరసనకు స్పందించిన ఆర్టీఓ అధికారులు** యుఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఫిర్యాదుపై రవాణాశాఖ అధికారులు తక్షణమే స్పందించారు. పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థకు చెందిన బస్సును అక్కడికక్కడే సీజ్ చేశారు. దీంతో విద్యార్థుల భద్రత విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే స్పష్టమైన సందేశం వెలువడింది. విద్యార్థుల భద్రతకు సంబంధించిన రవాణా నిబంధనలను ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాలని ఆర్టీఓ అధికారులు హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను తరలించే వాహనాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. **బస్సు కాదు.. ప్రతి విద్యార్థి ఒక కుటుంబం** ఒక బస్సులో కిక్కిరిసిన విద్యార్థులను చూస్తే అది కేవలం రవాణా నిబంధనల ఉల్లంఘనగా చూడలేం. ప్రతి సీటు వెనుక ఒక తల్లిదండ్రి ఆశ ఉంటుంది. ప్రతి విద్యార్థి వెనుక ఒక కుటుంబం భవిష్యత్తు ఉంటుంది. అందుకే ఫీజులు వసూలు చేయడం ఎంత ముఖ్యమో.. ఆ ఫీజులకు తగిన సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించడం అంతకంటే ముఖ్యమైన బాధ్యత. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడకుండా జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్‌నెస్, సీటింగ్ సామర్థ్యం, భద్రతా ప్రమాణాలు, డ్రైవర్ల అర్హతలు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. "చదువుతో భవిష్యత్తును నిర్మించాల్సిన విద్యార్థులను.. నిర్లక్ష్యపు ప్రయాణంతో ప్రమాదంలోకి నెట్టొద్దు. విద్యార్థుల ప్రాణ భద్రత కంటే ఏ ఫీజు, ఏ లాభం గొప్పది కాదు" అని బొట్ల సాగర్ పేర్కొన్నారు.

# ప్రజా గొంతుకై సాగుతున్న ఎర్రదండు...

**- ఖమ్మంలో మహా సంగ్రామ భేరి!**

**- ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి: సీపీఐ పిలుపు**

**- హాజరుకానున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ముఖ్య నేతలు**




**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అణచివేతపై తిరుగుబాటు జెండాగా, పీడిత జనుల ఆశల వెలుగురేఖగా సాగిన సీపీఐ "ప్రజా చైతన్య యాత్ర" ముగింపు ఘట్టానికి స్తంభాద్రి నేల సిద్ధమవుతోంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, జనం గుండెల్లో చైతన్యపు దివిటీలు వెలిగిస్తూ సాగిన ఈ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నగర కమిటీ పిలుపునిచ్చింది. ఈ నెల 13న ఖమ్మం నగరం వేదికగా జరగనున్న ఈ మహా సంగ్రామ సభ కోసం సర్వం సిద్ధం చేస్తున్నట్లు పార్టీ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా వెల్లడించారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జానిమియా మాట్లాడుతూ... యాత్ర విశేషాలను పంచుకున్నారు. కేంద్రంలో అధికారాన్ని వెలగబెడుతున్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సమాజంలో మార్పును కాంక్షిస్తూ జిల్లాలోని 20 మండలాల్లో ఈ చైతన్య యాత్ర సుదీర్ఘంగా సాగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, సామాన్యుల గుండె చప్పుడును వింటూ యాత్ర ముందుకు సాగిందని చెప్పారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం విస్మరించకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఈ నెల 13న జరిగే ముగింపు ఉత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా మూడు ప్రధాన ప్రాంతాల నుంచి భారీ ప్రదర్శనలు ప్రారంభం కానున్నాయి. రోటరీ నగర్ నుంచి ప్రారంభమై మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ప్రధాన్ కూడలి అయిన జెడ్పీ సెంటర్‌కు చేరుకుంటుంది. అల్లిపురం క్రాస్ రోడ్డు నుంచి ప్రారంభమై ముస్తఫానగర్ మీదుగా జెడ్పీ సెంటర్‌కు వస్తుంది. నయాబజార్ కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమై త్రీటౌన్ మీదుగా జెడ్పీ సెంటర్ వద్దకు చేరుకుంటుంది. ఈ మూడు ప్రాంతాల నుంచి వచ్చే జనప్రవాహం జెడ్పీ సెంటర్ వద్ద ఏకమై, అక్కడ నుంచి కదం తొక్కుతూ 'మహా ప్రదర్శన'గా భక్తరామదాసు కళాక్షేత్రానికి చేరుకుంటుంది. ఆ తరువాత భక్తరామదాసు కళాక్షేత్రంలో 'ప్రజా చైతన్య యాత్ర' ముగింపు బహిరంగ సభ అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డిలతో పాటు ముఖ్య నాయకులు హాజరై ప్రసంగించనున్నారు. ప్రజా క్షేమం కోసం, హక్కుల పోరాటం కోసం సాగుతున్న ఈ మహా ప్రదర్శనలో, సభలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమీక్షలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నాయకులు వరదా నర్సింహారావు, సైదా, యాకూబ్, దుర్గానాథ్ పాల్గొన్నారు.

# మహిళల భద్రత మా బాధ్యత

**● మహిళల భద్రతపై తొర్రూరు బస్టాండ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించిన పోలీసులు**






**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళల భద్రత మా బాధ్యత అంటూ మంగళవారం తొర్రూరు టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు మహిళలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఏ మహిళ అయినా సరే ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఎక్కే సమయంలో వారి వస్తువులను జాగ్రత్తపరుచుకోవాలని బస్సు ఎక్కి సమయంలో మెడలోని గొలుసులు ఇతర వస్తువులను దొంగలించే దొంగలు ఉంటారు కనుక వారి బారిన పడకుండా కంగారుగా బస్సు ఎక్కే ప్రయత్నం చేయకూడదని పోలీస్ మహిళ కానిస్టేబుల్ మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఏదైనా అభద్రత కలిగితే వెంటనే వారు 112 సమాచారం అందివ్వాలని తెలిపారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు తమ బంధువుల కానీ కుటుంబ సభ్యులకు కానీ ఎక్కడి చేరుకున్న విషయాన్ని తెలియపరచడం మంచిది అని అన్నారు. బస్సులలో ప్రయాణం చేసే సమయంలో చివరి బస్సు వరకు ఉండకుండా చీకటి పడకముందే ఇంటికి చేరే విధంగా ఏర్పాటు చేసుకోని వెళ్లాలని ఒంటరి మహిళ చీకట్లో ప్రయాణం చేసేటప్పుడు కొన్ని ఇబ్బందులు కలిగే అవకాశాలు కూడా లేకపోలేదని అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ఆర్టిసి బస్టాండ్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఇందులో ఆర్టీసీ సిబ్బంది కానిస్టేబుల్ దర్గయ్య తో పాటు పోలీసులు కూడా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# ఆడ శిశువు జననం.. సమాజానికి వరం

**- గర్భస్థ లింగ నిర్ధారణకు అడ్డుకట్ట వేయాలి**

**- పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు**




**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆడ శిశువు జననం ఓ కుటుంబానికి మాత్రమే కాదు.. సమాజానికి సైతం వరం. పవిత్రమైన గర్భాశయాన్ని లింగ నిర్ధారణ పరీక్షల పేరుతో అన్యాయంగా పరీక్షించి, ఆడపిల్ల అని తెలియగానే భూమిమీదికి రాకముందే నూరేళ్ల ఆయుష్షును తుంచివేయడం క్షమించరాని నేరం. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పీసీపీఎన్‌డీటీ – 1994)ను జిల్లాలో అత్యంత పటిష్టంగా అమలు చేసి, ప్రతి ఆడబిడ్డకు ఊపిరి పోయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ధనాలకోట రామారావు పిలుపునిచ్చారు. పీసీపీఎన్‌డీటీ చట్టం1994 అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం మంగళవారం డీఎంహెచ్ఓ డాక్టర్ ధనాలకోట రామారావు అధ్యక్షతన ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల నమోదు, లైసెన్సుల పునరుద్ధరణ, ఫారం–ఎఫ్ సరైన నిర్వహణ, రికార్డుల భద్రత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ.. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్ట నిబంధనలను ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలు, వైద్య సంస్థలు, వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, ఫారంఎఫ్ నమోదు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని సూచించారు. "గర్భంలో ఉన్నది కేవలం ఒక శిశువు కాదు.. ఒక భవిష్యత్తు. ఆడపిల్లగా పుట్టడం ఆమెకు శిక్ష కాదు.. సమాజానికి సంపద. ప్రతి ఆడ శిశువుకు ఈ ప్రపంచంలోకి సురక్షితంగా వచ్చే హక్కు ఉంది" అనే మానవీయ భావన ప్రజల్లో బలంగా నాటుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడ శిశువుల పట్ల వివక్షను రూపుమాపేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, బాలికల జననాలను ప్రోత్సహించేలా కుటుంబాలు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషి చేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. బాలికను కాపాడటం అంటే ఒక జీవితాన్ని మాత్రమే కాదు.. రేపటి సమాజాన్ని కాపాడటమే అని పేర్కొన్నారు. చట్టం అమలులో వైద్యశాఖతో పాటు ఐఎంఏ, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు భాగస్వాములై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన కోరారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మోతియా, స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరయ్య, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరాజు, డీడీఎం నాగరాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ వేణు మాధవరావు, డాక్టర్ ప్రదీప్ బాబు, డాక్టర్ కె. మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఐఎంఏ, ఎన్జీవో ప్రతినిధులు ఎం. కుమ్మిదిని దేవి, జాగృతి ఎన్జీవో సెక్రటరీ ఎం. కోటేశ్వరరావు, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.7.70 కోట్ల ధాన్యం పక్కదారి!

**● విజయదుర్గ రైస్ ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్, సివిల్ సప్లైస్ అధికారుల తనిఖీలు**

**● 2,449.384 మెట్రిక్ టన్నుల ధాన్యం స్వాహా.. మిల్లు యజమాని అరెస్ట్**








**తల్లాడ, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రం సమీపంలోని విజయదుర్గ రైస్ ఇండస్ట్రీస్‌లో భారీగా ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లైస్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో సుమారు 2,449.384 మెట్రిక్ టన్నుల ధాన్యం స్వాహా చేసినట్లు గుర్తించారు. దీని విలువ సుమారు రూ.7.7 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. 202526 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వ సేకరణ కేంద్రాల నుంచి విజయదుర్గ రైస్ ఇండస్ట్రీస్‌కు అప్పగించిన ధాన్యం నిల్వలు, సంబంధిత రికార్డులను అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో ఉన్న నిల్వలకు, మిల్లులో భౌతికంగా ఉన్న ధాన్యం నిల్వలకు భారీగా వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. వరంగల్ విజిలెన్స్ సీఐ కిషోర్, ఎంఆర్ఓ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్లు విజయబాబు, నరేష్‌తో పాటు ఖమ్మం సివిల్ సప్లైస్ అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యంలో 2,449.384 మెట్రిక్ టన్నులు మిల్లులో లేకపోవడంతో పక్కదారి పట్టించినట్లు అధికారులు నిర్ధారించినట్లు తెలిపారు. **కేసు నమోదు.. మిల్లు యజమాని అరెస్ట్** ఈ వ్యవహారంపై తల్లాడ సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విజయదుర్గ రైస్ ఇండస్ట్రీస్ యజమాని బండారు నరసింహారావుపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 316(5), 318(4), ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టించిన ఆరోపణలపై మిల్లు యజమాని బండారు నరసింహారావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వైరా సీఐ వెంకటప్రసాద్ వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# అణగారిన వర్గాలకు అండగా నిలుద్దాం

**- చట్టానికి మరింత బలం చేకూర్చుదాం**

**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో ప్రతి అంశంపై చర్యలు**

**- బాధితులకు న్యాయం అందే వరకు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామాజికంగా అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే వివక్ష, దాడులు, వేధింపులు, అన్యాయాలకు అడ్డుకట్ట వేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరును ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్షిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించి, తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన చర్యలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్టును సమర్పించాలని స్పష్టం చేశారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా.. వాటికి పరిష్కారం చూపే వరకు అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని హక్కులు, రక్షణలు, బాధితులకు అందే న్యాయపరమైన సహాయం, ప్రభుత్వ పరిహారం తదితర అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చట్టం గురించి ప్రజలకు తెలియడం ఎంత ముఖ్యమో.. తమ హక్కులను ధైర్యంగా వినియోగించుకునేలా వారికి భరోసా కల్పించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. **కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్డులు కేవలం సభ్యుల గుర్తింపు కోసమేనని, ఎలాంటి ప్రోటోకాల్ లేదా ప్రత్యేక ప్రాధాన్యత కోసం కాదని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు. **మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి** మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించాలని, బాధితులకు అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ పాఠశాలలను సందర్శించి చేసిన సిఫార్సులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సంబంధిత అధికారులు అవసరమైన నివేదికలు, సిఫార్సులను అందించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. **62 ఫిర్యాదులు.. 53 కేసుల నమోదు** పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు.




విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలగా, 53 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, ఛార్జ్‌షీట్లు దాఖలు చేయడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. **విద్యార్థుల సంక్షేమానికి అభినందనలు** ఖమ్మం జిల్లాలో 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం, విద్యా అవకాశాల కోసం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, డీఆర్‌డీఓ శ్రీరామ్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీడబ్ల్యూఓ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, సంబంధిత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పళ్ల బురుసు సందేశాత్మక చిత్రం



'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్టిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

----



# మోహన్ లాల్ కుమార్తె విస్మయ

## తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

## దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

-------

# రుక్మిణీ వసంత్ మలయాళ ఎంట్రీ..



ఒక్క సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు అంటే అది హీరోకైనా, హీరోయిన్ కైనా వరుసగా అవకాశాలు వచ్చి పడతాయి. అందులో భాగంగానే మరీ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాంటి వారిలో రుక్మిణి వసంత్ కూడా ఒకరు. సప్త సాగరాలు దాచేయెల్లో అనే సినిమాతో వెండితెరకు పరిచయమైన రుక్మిణీ వసంత్.. తెలుగులో తొలిసారి నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ సినిమా పెద్దగా విజయాన్ని అందుకోలేదు. ఆ తర్వాత తమిళ్ లో శివ కార్తికేయన్ సరసన మదరాసి అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో డైరెక్టర్ ఈమెకు ఇచ్చిన ఎలివేషన్ కారణంగా ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది రుక్మిణి వసంత్. సరైన క్యారెక్టర్ పడితే తనను తాను నిరూపించుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే అని కాంతారా చాప్టర్ వన్ చిత్రంతో నిరూపించింది. ఇందులో కీలకపాత్ర పోషించిన రుక్మిణి వసంత్.. సినిమా మొత్తం సాఫ్ట్ క్యారెక్టర్ తో ఆకట్టుకొని.. క్లైమాక్స్ ఒక్కసారిగా విలనిజం కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి నే డామినేట్ చేసింది అంటే.. తన నటనతో ఏ విధంగా మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు.అలాంటి ఈమె ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్ లభించింది .ఈ విషయాన్ని తన అధికారిక ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. నివిన్ పౌలీ సరసన హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసి.. మాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యింది. అందులో భాగంగానే ఈమె ఆన్ సెట్ కి వెళ్లిన సందర్భంగా క్లాప్ బోర్డు పట్టుకొని ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి అయితే రుక్మిణి వసంత్ మాలీవుడ్ లోకి అడుగుపెట్టడంతో అభిమానులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే తాను ఎంతో కాలంగా అభిమానిస్తున్న మాలీవుడ్ సినీ పరిశ్రమలో అవకాశం లభించడంతో తనకు చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది అంటూ రుక్మిణి చెప్పుకొచ్చింది. ఆ ప్రపంచంలో ఒక చిన్న స్థానం సంపాదించడం తనకు ఒక ముఖ్యమైన తొలి అడుగు అని , ఈ ప్రాజెక్టులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపింది. ఈ సినిమాలో నివిన్ పౌలీ హీరోగా నటించడమే కాకుండా తన సొంత బ్యానర్ అయిన పౌలీ జూనియర్ పిక్చర్స్ బ్యానర్ పై మార్టిన్ ప్రాక్కాట్ ఫిలిమ్స్ తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మలయాళ నటుడు అజు వర్గీస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో తమలయాల సూపర్ హిట్ కామెడీ మూవీ జయ జయ జయ హే అనే చిత్రానికి సహా రచయితగా పనిచేసిన నషీద్ ఫామీ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు.




# టాక్సిక్ రన్‌టైమ్ పై ఆసక్తికర ప్రచారం

ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో



'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అడ్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

---------------



# కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్టిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.